కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్.వేణుగోపాల్

ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులు

- డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య

సూర్యాపేట అర్బన్, జూన్ 30 : ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులని, అందుకే వారు సమాజంలో అత్యంత విలువలు కలిగిన వ్యక్తులలో ముందు వరుసలో ఉంటారని డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య, వీక్షణం పత్రిక సంపాదకుడు వేణుగోపాల్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఉపాధ్యాయుడు ఆయన జీవితంలో ఎంతో మంది విద్యార్థులకు మార్గ దర్శకులుగా ఉంటారని పేర్కొన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు వారు ఘనంగా సన్మానించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు

- సీపీఎం జిల్లా నాయకుడు సైదులు



సీపీఎంలో చేరిన వారికి కండువా కప్పుతున్న సైదులు

మోతె, జూన్ 30 : ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం నిత్యం పోరాటాలు నిర్వహిస్తున్నదని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు అన్నారు. మోతె మండల కేంద్రానికి చెందిన ఎల్లబోయిన రామ్మోహన్, మొగిలి ఉపేందర్ ఆదివారం సీపీఎం ప్రజా సంఘాల్లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అనేక సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, గుంటగాని ఏసు, కిన్నెర పోతయ్య, నాగం మల్లయ్య, బానోతు లచ్చిరాంనాయక్, చర్లపలి మల్లయ్య, పార్టీ గ్రామ కార్యదర్శి దోసపాటి శ్రీనివాస్, జంపాల స్వరాజ్యం, ఎడమ పద్మ పాల్గొన్నారు.

శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న స్కైలాబ్‌బాబు

కుల వ్యవస్థ నిర్మూలన కోసం కృషి చేయాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు

బొడ్రాయిబజార్, జూన్ 30 : సమాజంలో కుల వ్యవస్థను నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్‌బాబు అన్నారు. ఆదివార స్థానిక కిరాణా ఫ్యాన్సీ మర్చంట్స్ భవనంలో ఏర్పాటు చేసిన సంఘం జిల్లా సామాజిక శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. తరతరాలుగా మనుస్మృతి, మనుధర్మ శాస్త్రం ఆధారంగా మనిషిని మనిషిగా చూసే పరిస్థితి లేదన్నారు. కులం పేరుతో దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళిత, గిరిజనులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగి పోయాయన్నారు. దళితులను హత్య చేసి, లైంగిక దాడులకు పాల్పడిన వాళ్లకు దండలేసి ఊరేగించడం సిగ్గుచేటన్నారు. దళిత, గిరిజనులపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించి, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, నాయకులు నందిగామ సైదులు, టేకుల సుధాకర్,

దుర్గారావు, హుస్సేన్, నరసింహారావు, పిట్ట గోపి, మెగిర శ్రీను పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని కలిగి ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, జూన్ 30: ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి, పర్వతవర్ధిని సమేత శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థాన సప్తమ వార్షిక కల్యాణోత్సవంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆయన వెంట రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ పాదూరి సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ దుండిగాల యాదమ్మశ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ జెట్టి లింగయ్య నాయకులు చిమట ఆంజనేయులు, వెంకన్న, నాగేందర్, రవి, వెంకన్న, ఎల్లయ్య పాల్గొన్నారు.

'యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి'

శెట్టిపాలెంలో యువతతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కట్టా మల్లేశ్‌గౌడ్

వేములపల్లి, జూన్ 30: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్టా మల్లేశ్ గౌడ్ అన్నారు. మండలంలోని శెట్టిపాలెంలో ఆదివారం గ్రామ యువతతో కలిసి గంజాయి రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోకి మాదకద్రవ్యాలు రాకుండా యువత అడ్డుకోవాలన్నారు. గ్రామంలో ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాలను అమ్మితే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో నక్క శ్రీధర్, ధూపాటి సందీప్, తంగెళ్ల సైదిరెడ్డి, కట్టా వినయ్‌కుమార్, రాచూరి రుషి, కుంచం మనోహర్, బంటు విజయ్, శ్రీకాంత్, మహేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వైద్యంలో నిర్లక్ష్యం వహించిన ప్రైవేటు ఆస్పత్రిపై పోలీసులకు ఫిర్యాదు

మిర్యాలగూడ, జూన్ 30 : కంటి ఆపరేషన్‌లో నిర్లక్ష్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలిగుర్రంపోడు మండలానికి చెందిన బొంతు అంజయ్య ఆదివారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అంజయ్య తన భార్య వెంకటమ్మ కుడి కంటిలో కురుపు కావడంతో వైద్య చికిత్స కోసం మిర్యాలగూడలోని రాఫా కంటి దవాఖానకు వెళ్లగా ఈనెల 16న వైద్యులు ఆపరేషన్ చేసి కురుపును తొలగించారు. కాగా ఆపరేషన్ చేసే సమయంలో బీపీ, ఆరోగ్య పరిస్థితిని చెకప్ చేయకుండానే ఆపరేషన్ చేయడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లి ఎడమ కాలు, చెయ్యి పడిపోయింది. వెంటనే మెరుగైన చికిత్స కోసం నల్లగొండలోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి హైబీపీతో మెడ నరాలు చిట్లి మెదడులో రక్తం గడ్డ కట్టిందని సర్జరీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ఆమె పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు స్పందించి ఆపరేషన్‌లో నిర్లక్ష్యం వహించిన ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కౌలు రైతులకూ రైతుభరోసా వర్తింపజేయాలి

- పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి
- రైతుభరోసాపై రైతుల అభిప్రాయాల సేకరణ

ఆత్మకూర్.ఎస్: సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి

ఆత్మకూర్ ఎస్, జూన్ 30 : రైతులతో పాటు కౌలు రైతులకూ రైతుభరోసా వర్తింపజేయాలని పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండలంలోని నెమ్మికల్ సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన పీఏసీఎస్ ఏపూర్ శాఖ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాగు చేయని భూములకు, ఓపెన్ ప్లాట్‌లకు రైతుబంధు తొలగించాలన్నారు. 10 ఎకరాలలోపు ఉన్న రైతులందరికీ వర్తింపజేయాలని సూచించారు. ఈ ప్రతిపాదనకు సమావేశానికి హాజరైన రైతులందరూ ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ గజవెల్లి శ్రీనివాస్, ఏఓ దివ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆశోక్‌కుమార్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ రామచంద్రయ్య, సీఈఓ పట్నం లక్ష్మారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, సంఘం డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

సిరికొండ పీఏసీఎస్‌లో..

మోతె : మండలంలోని సిరికొండ పీఏసీఎస్‌లో నిర్వహించిన సంఘం సర్వసభ్య సమావేశంలో రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా సూర్యాపేట డీసీఓ పద్మ మాట్లాడుతూ పది ఎకరాలలోపు వారికి రైతు భరోసా పథకం వర్తింపజేయాలని కొంతమంది రైతులు అభిప్రాయపడినట్లు తెలిపారు. ప్లాట్లకు, గుట్టలకు కాకుండా సాగుచేసే భూములకే పథకం అందజేయాలని రైతులు తెలిపినట్లు పేర్కొన్నారు. పీఎసీఎస్ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు విత్తనాలతో పాటు ఎరువులు అందిస్తున్నట్లు చెప్పారు. రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఓ అరుణ, ఏఈఓలు కార్తీక్, మధుసూదన్‌రెడ్డి, సీఈఓ బాణాల అనంతరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పాలకవీడు: సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ సంధ్యారాణి

మోతె : సమావేశంలో మాట్లాడుతున్న డీసీఓ పద్మ

సాగు చేసిన భూమికి కల్పించాలి

పాలకవీడు : సాగు చేసే మొత్తం భూమికి రైతుభరోసా పథకాన్ని వర్తింపజేయాలని పలువురు రైతులు అభిప్రాయపడినట్లు హుజుర్‌నగర్ ఏడీఏ సంధ్యారాణి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక మహాజన సమావేశంలో రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. సాగు చేసే రైతులకు మాత్రమే పథకాన్ని వర్తింపజేయాలని రైతులు తెలిపారని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో ఏఓ శ్రీనివాస్, సీఈఓ వెంకటరెడ్డి, ఏఈఓలు వెంకటేశ్, శారద, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నేడు రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

నేరేడుచర్ల, జూన్ 30 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుభరోసా పథకంపై సోమవారం నేరేడుచర్ల పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతుల అభిప్రాయాల సేకరణకు ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు పీఏసీఎస్ ఆవరణలో నిర్వహించే కార్యక్రమానికి రైతులు హాజరై తమ అభిప్రాయాలను తెలుపాలని కోరారు.

సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగూనాయక్

చివ్వెంల, జూన్ 30 : సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా చివ్వెంల మండలం మొగ్గయ్యగూడెం గ్రామానికి చెందిన భూక్య నాగూనాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కన్వీనర్ మాలోతు సైదానాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కోదాడలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాగూనాయక్‌ను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగూనాయక్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

యూత్ జిల్లా అధ్యక్షుడిగా బాలూనాయక్

మఠంపల్లి, జూన్ 30 : సేవాలాల్ యూత్ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని లాలితండాకు చెందిన భూక్య బాలూనాయక్ ఎన్నికయ్యాడు. కోదాడలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో సేవాలాల్ వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్‌నాయక్ ఆదేశాల మేరకు రాష్ట్ర కన్వీనర్ మాళోతు సైదానాయక్ ఉత్తర్వులు అందించినట్లు బాలూనాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీనివాస్‌కు బుద్ధ పూర్ణిమ జాతీయ పురస్కారం

అవార్డు అందుకుంటున్న కర్ల శ్రీనివాస్

మఠంపల్లి, జూన్ 30 : తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ వారు భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా అందించిన మహానంది బుద్ధ పూర్ణిమ జాతీయ పురస్కారాన్ని మఠంపల్లికి చెందిన కవి, గాయకుడు కర్ల శ్రీనివాస్ అందుకున్నారు. జానపద కళారంగంలో చేస్తున్న కృషికి ఆయనకు అవార్డు అందించారు. ఆదివారం కరీంనగర్‌లోని ఫిలింభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నిర్వాహకుల చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు.

గురునాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

మేళ్లచెరువు, జూన్ 30 : మండల కేంద్రంలోని గురునాథ స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో స్వామివార ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సీతయ్య, రామారావు, సురేశ్, అశోక్, గోపి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

నడిగూడెం, జూన్ 30 : ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలపై సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి రైతులకు అవగాహన కల్పించారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో రైతుల ఇండ్లకు వెళ్లి ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకతపై వివరించారు. ఈ సందదర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువులు అధికంగా వాడడం వల్ల పంట ఉత్పత్తులు వినియోగించిన వారు అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. రైతులందరూ ప్రకృతి వ్యవసాయం చేపట్టి భూ సారాన్ని రక్షించాలని కోరారు.

రక్తదాన శిబిరం

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ నరేశ్

బొడ్రాయిబజార్, జూన్ 30 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని ఆస్పత్రి డాక్టర్ మామిడి నరేశ్ ప్రారంభించి మాట్లాడారు. డాక్టర్స్‌డే సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఆరోగ్యవంతమైన వ్యక్తి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆస్పత్రి నిర్వాహకులు బయ్య దయాకర్, బయ్య నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంక్ మేనేజర్‌ను సన్మానిస్తున్న ఖాతాదారులు

బ్యాంక్ మేనేజర్‌కు సన్మానం

నేరేడుచర్ల, జూన్ 30 : నేరేడుచర్ల ఎస్‌బీఐ మేనేజర్ ఫణికుమార్ బదిలీ అయ్యారు. ఆదివారం పలువురు ఖాతాదారులు, బీఆర్ఎస్ నాయకులు శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో కేశరాజు వినాయకరావు, లక్ష్మీ, బొడ్డుపల్లి సుందరయ్య, రాచకొండ రవికుమార్, చిలుకూరు ఉపేందర్ పాల్గొన్నారు.

65 ఏళ్లు నిండిన అంగన్‌వాడీలు విధులకు హాజరుకావొద్దు: సీడీపీఓ

మునుగోడు,జూన్ 30: 65 ఏళ్లు నిండిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు విధులకు హాజరు కావొద్దని సీడీపీఓ కవిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరి పదవీ విరమణ వయస్సును 65 ఏండ్లుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు.

అర్హులకు రేషన్ కార్డులు జారీ చేయాలి

- సీపీఐ జిల్లా నాయకుడు ధనుంజయనాయుడు

సమావేశంలో మాట్లాడుతున్న ధనుంజయనాయుడు

నేరేడుచర్ల, జూన్ 30 : అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను తక్షణమే చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ధూళిపాళ్ల ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం మండంలోని బోడల్‌దిన్న గ్రామంలో జరిగిన పార్టీ ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై దాదాపు 7 నెలలు కావస్తున్నా.. ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేందుకు తెల్ల రేషన్ కార్డులు తప్పనిసరిగా కావాల్సి ఉందని తెలిపారు. సమావేశంలో సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు ఎల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, నాయకులు కొమర్రాజు వెంకట్, రైతుసంఘం నాయకులు ఎల్లబోయిన వెంకన్న, నరసయ్య పాల్గొన్నారు.

ప్రక్రియను ప్రారంభించాలి : సీపీఎం

గరిడేపల్లి : అర్హులందరికీ ప్రభుత్వం వెంటనే రేషన్‌కార్డులు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ కోరారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అర్హులైన చాలా మంది కార్డుల కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే కార్డుల దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు.

ఎంపీడీఓకు సన్మానం

ఎంపీడీఓ జానకిరాములును సన్మానిస్తున్న ఎంపీపీ పార్వతి

మఠంపల్లి, జూన్ 30 : మండల పరిషత్ అభివృద్ధి అధికారి మామిడి జానకిరాములు ఉద్యోగ విరమణ సందర్భంగా ఆదివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముడావత్ పార్వతీ కొండానాయక్ ఎంపీడీఓ అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ ఆంజనేయులు, ఏపీఓ ఉమ, ఏపీఎం సౌజన్య, ఈసీ సందీప్, టీఏలు మేడి బుంగయ్య, నరసింహ, పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

మహిళా మృతదేహానికి పోస్టుమార్టం

- ఐదు రోజుల క్రితం అంత్యక్రియలు

మిర్యాలగూడ, జూన్ 30: చనిపోయి అంత్యక్రియలు నిర్వహించిన అనంతరం ఓ మహిళా మృతదేహాన్ని పోలీసులు ఆదివారం వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు. రూరల్ ఎస్ఐ నరేశ్. తెలిపిన వివరాల ప్రకారం..అవంతీపురం గ్రామానికి చెందిన శివనేని అరుణ (43) ఏడాదిన్నర కాలంగా యాద్గార్‌పల్లి శివారులోగల ఎస్ఎంఎస్ 9 ఆగ్రో ఆయిల్ మిల్లులో బస్తాలు కుట్టి కూలీ పనులు చేస్తున్నది. మే 31న మిల్లు వద్ద అస్వస్థతకు గురికావడంతో మిల్లు యాజమాన్యం ఆమెకు మిర్యాలగూడ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. అప్పటి నుంచి మెరుగైన వైద్యం కోసం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ కూడా విషమించడంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించగా ఆరోగ్య విషమించి ఈనెల 25న అరుణ మృతిచెందింది. కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. కాగా మృతురాలి కుమారుడు ప్రేమ్‌కుమార్ మిల్లులో పనిచేయడం వల్ల తన తల్లికి శ్వాస సంబంధాలు ఏర్పడ్డాయని, మిల్లు యాజమాన్యం సకాలంలో చికిత్స చేయించకపోవడం వల్ల తల్లి మృతి చెందిందని రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో మిర్యాలగూడ తాసీల్దార్ హరిబాబు సమక్షంలో పూడ్చిన మృతదేహాన్ని వెలికితీయించి ప్రభుత్వ వైద్యులతో పోస్టుమార్టం నిర్వహించారు.

శాలిగౌరారం వాసికి డాక్టరేట్

రమేశ్

శాలిగౌరారం, జూన్ 30 : మండల కేంద్రంలోని మార్కెట్ కాలనీకి చెందిన వేము ల రమేశ్ రాజస్థాన్ రాష్ట్రంలోని సన్‌రైస్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్‌ను పొందాడు. కెమికల్ విభాగంలో పరిశోధనకు యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించినట్లు రమేశ్ తెలిపారు. హైపర్ గ్లైసిమియా, డయాబెటిక్ కెమికల్ పరిశోధన విభాగంలో రీసెర్చ్ ఆన్ క్రిటికల్ స్టడీస్ ఆఫ్ సిథసిస్ ఆప్ సెర్టైన్ హెటిరో సైక్లిక్ నైట్రోజన్ అండ్ సల్ఫర్ పొటెన్షియల్ అమలైజ్ ఇనిహిబిటర్స్ అనే అంశంపై ప్రయోగాత్మక పరిశీలనా గ్రంథాన్ని విశ్వవిద్యాలయంలో సమర్పించినట్లు తెలిపారు.

పండ్ల మొక్కల సీడ్ బాల్స్ విసురుతున్న కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కల్యాణ్

సూర్యాపేట రూరల్, జూన్ 30 : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్, కార్యదర్శి సట్టు రామకృష్ణ అన్నారు. ఆదివారం అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట మండలం జనగాం క్రాస్ రోడ్డు రాజానాయక్ తండానుంచి గాంధీనగర్ వరకు రోడ్డుకు ఇరువైపులా పండ్లు, నీడనిచ్చే మొక్కల సీడ్ బాల్స్‌ను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కల పెంపకం తప్పనిసరి అన్నారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు కృషి చేస్తామన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు డీజీఎస్ రవి, కేలోతు, ఆర్ఎస్ విక్రమ్‌రాజ్, డీఎం ఫణింద్ర కుమార్, సీఎం ష్వాణన్, ఎస్ఎం వెంకటరమణ, మేనేజర్ నిరంజన్, వెంగల్‌రావు, బాలాజీ పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నాగారం, జూన్ 30 : మండలంలోని పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1989-90 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకొన్నారు. తమకు చదువు చెప్పిన గురువులను శాలువాలతో సత్కరించారు. పూర్వ విద్యార్థుల్లో ఎవరికి ఆపద వచ్చినా అండగా నిలువాలని తీర్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ సుజాత

గ్రామాల్లో వసతుల కల్పనకు కృషి : ఎంపీపీ సుజాత

గరిడేపల్లి, జూన్ 30 : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎంపీపీ పి. సుజాతాశ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మండలంలోని ఎల్‌బీనగర్ గ్రామంలో రూ.5 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న డ్రైనేజీ పనులను ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగు పరిచేందుకు డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, నాయకులు సాముల వెంకట్‌రెడ్డి, ఓరుగంటి చిరంజీవి, నలబోలు నర్సిరెడ్డి పాల్గొన్నారు.

రేపు నకిరేకల్,చింతపల్లి మండల సర్వసభ్య సమావేశం

నకిరేకల్/మాల్, జూన్ 30: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాల్లో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓలు చంద్రశేఖర్, సుజాత ఆదివారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ, ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీ కాలం ముగియడంతో సన్మానం ఉన్నదని పేర్కొన్నారు.